సాక్షి
నల్లగొండ
ఆదివారం । 8 । అక్టోబర్ । 2023



అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం
గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. - 8లో



సౌకర్యాలు కల్పించాలి
పోలింగ్ బూత్‌లలో సౌకర్యాల కల్పనకు అధికారులు త్వరగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ శ్రీనివాస్ అన్నారు. - 8లో



రైతులు ఉద్యమించాలి
వ్యవసాయానికి 24గంటలు కరెంట్ ఇచ్చే వరకు రైతులు ఉద్యమించాలని కాంగ్రెస్ నేత కోదండరెడ్డి పిలుపునిచ్చారు. - 8లో

మళ్లీ.. అవిశ్వాస అలికిడి

- ఉమ్మడి జిల్లాలో ఐదు మున్సిపాలిటీల్లో కౌన్సిలర్ల తిరుగుబాటు
- అవిశ్వాసం పెట్టాలని గతంలోనే కలెక్టర్లకు దరఖాస్తు
- కోర్టును ఆశ్రయించిన పలువురు చైర్మన్లు, వైస్ చైర్మన్లు
- వారి పిటిషన్లను కొట్టివేసిన హైకోర్టు.. చట్టప్రకారం సాగుతాయని తీర్పు
- అవిశ్వాస సమావేశాలు పెడతారా? హైకోర్టుకు వెళతారా?
- ప్రభుత్వమే తేల్చాల్సి ఉందంటున్న అధికారులు



యాదగిరిగుట్ట చైర్‌పర్సన్‌పై అవిశ్వాసం కోరుతూ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కౌన్సిలర్లు (ఫైల్)

సాక్షిప్రతినిధి నల్లగొండ : మున్సిపాలిటీల్లో చైర్మన్లు, వైస్ చైర్మన్లకు మళ్లీ అవిశ్వాస భయం పట్టుకుంది. మూడేళ్ల పదవీకాలం పూర్తి కావడంతో ఉమ్మడి జిల్లాలోని ఐదు మున్సిపాలిటీల్లో ఐదుగురు చైర్మన్లు, ముగ్గురు వైస్ చైర్మన్లపై అవిశ్వాస తీర్మానం పెట్టాలని కౌన్సిలర్లు గతంలోనే కలెక్టర్లకు దరఖాస్తు చేసుకున్నారు. అవిశ్వాసాలను ఆపాలని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై కౌన్సిలర్లు సైతం కోర్టు మెట్లు ఎక్కారు. ఏప్రిల్‌లో ఇరువురి వాదనలు విన్న కోర్టు తీర్పును రిజర్వులో ఉంచింది. శుక్రవారం ఆ తీర్పును జడ్జి వెల్లడించారు. అవిశ్వాసాలు చట్టప్రకారం జరుతాయని పేర్కొనడంతో చైర్మన్లు, వైస్ చైర్మన్లకు మళ్లీ అవిశ్వాస భయం పట్టుకుంది.

ఉమ్మడి జిల్లాలో 8 మందిపై అవిశ్వాసం

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గతేడాది ఐదుగురు మున్సిపల్ చైర్మన్లతోపాటు ముగ్గురు వైస్ చైర్మన్లపై కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానానికి నోటీసులు అందజేశారు. మన జిల్లాతోపాటు రాష్ట్ర వ్యాప్తంగా చాలా మున్సిపాలిటీల్లో కౌన్సిలర్లు తిరుగుబాటు జెండా ఎగురవేశారు. అయితే అప్పట్లో అవిశ్వాసాలను ఆపాలని చైర్మన్లు కోర్టు ఆశ్రయించడంతో ప్రక్రియ ఆగిపోయింది. దీంతో ఇన్నాళ్లుగా వారు పదవిలో కొనసాగుతున్నారు. ప్రస్తుతం హైకోర్టు అవిశ్వాసాలు చట్టప్రకారం కొనసాగుతాయని తీర్పు ఇవ్వడంతో మళ్లీ తీర్మానాలు ప్రవేశ పెట్టేందుకు సమావేశాలు నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒక వేళ అవిశ్వాసం పెట్టకపోతే మళ్లీ కౌన్సిలర్లు కోర్టును ఆశ్రయిస్తే ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో అవిశ్వాసాలు పెట్టక తప్పకపోవచ్చని ఓ ఉన్నతాధికారి పేర్కొన్నారు. సింగిల్ బెంచ్ జడ్జి ఇచ్చిన తీర్పుపై డివిజన్ బెంచ్‌కు అప్పీల్‌కు వెళ్తే మళ్లీ కోర్టు తీర్పు ప్రకారం ముందుకు వెళ్లాల్సి వస్తుందని చెబుతున్నారు.

అసెంబ్లీ ఎన్నికలతో సంబంధం లేకుండానే..

మున్సిపాలిటీల్లో అవిశ్వాసాల వ్యవహారం ఇప్పట్లో తేలడం కష్టమేనని అధికారులు చెబుతున్నారు. ఈ వ్యవహారంలో ప్రభుత్వ నిర్ణయమే ప్రధానం కానుంది. ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియకు మున్సిపాలిటీల అవిశ్వాసాలకు ఎలాంటి సంబంధం ఉండదని అధికారులు పేర్కొంటున్నారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చినప్పటికీ కోర్టు తీర్పు ప్రకారమే ముందుకు సాగాల్సి వస్తుందని చెబుతున్నారు.

ఉమ్మడి జిల్లాలో అవిశ్వాసాల తీరు ఇలా..

- భువనగిరి మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్‌పై అవిశ్వాసం ప్రవేశపెట్టాలని ఫిబ్రవరి 7వ తేదీన కౌన్సిలర్లు కలెక్టర్‌కు సంతకాలతో కూడిన లేఖ అందజేశారు. అక్కడ 35 మంది కౌన్సిలర్లు ఉండగా, కలెక్టర్‌కు అందజేసిన లేఖలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు 10 మంది, బీజేపీ కౌన్సిలర్లు ఏడుగురు, బీఆర్ఎస్ చెందిన ఒక కౌన్సిలర్ సంతకం చేశారు. దీంతో చైర్మన్, వైస్ చైర్మన్ కోర్టును ఆశ్రయించారు.
- యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్ పర్సన్‌పై అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టాలని కౌన్సిలర్లు జనవరి 30వ తేదీన కలెక్టర్‌కు లేఖ అందజేశారు. మున్సిపాలిటీలో 12 మంది ఉండగా, 11 మంది ఆ లేఖపై సంతకాలు చేశారు.
- చండూరు మున్సిలిటీలో చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్లకు వ్యతిరేకంగా కౌన్సిలర్లు అవిశ్వాసం కోరుతూ జనవరి 30వ తేదీన జిల్లా అదనపు కలెక్టర్‌కు లేఖ అందజేశారు. మొత్తం పది మంది కౌన్సిలర్లు ఉండగా, ఆ లేఖపై ఏడుగురు సంతరకాలు చేశారు. ఇందులో సొంత పార్టీకి చెందిన నలుగురు కౌన్సిలర్లు ఉండగా, ఇద్దరు బీజేపీ, ఒకరు కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు ఉన్నారు. దీంతో చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ కోర్టును ఆశ్రయించారు.
- చౌటుప్పల్ మున్సిపాలిటీలో చైర్మన్‌కు వ్యతిరేకంగా అవిశ్వాసం కోరుతూ కౌన్సిలర్లు యాదాద్రి కలెక్టర్‌కు లేఖ అందజేశారు. 20 మంది కౌన్సిలర్లు ఉంటే అందులో 15 మంది వ్యతిరేకంగా సంతకం చేశారు.
- నందికొండ మున్సిపాలిటీ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్‌కు వ్యతిరేకంగా అవిశ్వాసం ప్రవేశ పెట్టాలని కలెక్టర్‌కు కౌన్సిలర్లు లేఖ అందజేశారు. మున్సిపాలిటీలో 12 మంది కౌన్సిలర్లు ఉండగా, పది మంది ఆ లేఖలో సంతకాలు చేశారు.

శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యం



మిర్యాలగూడ పట్టణంలో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

మిర్యాలగూడ అర్బన్ : శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా పని చేస్తున్నామని అందుకు ప్రజలు సహకరించాలని మిర్యాలగూడ డీఎస్పీ పి.వెంకటగిరి అన్నారు. శనివారం ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్, పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో పట్టణంలో నిర్వహించిన కవాతులో ఆయన మాట్లాడారు. భద్రతపై ప్రజలకు భరోసా కల్పించడాని ఎస్పీ ఆదేశాలతో ప్లాగ్ మార్చ్ నిర్వహించామని తెలిపారు. రానున్న ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భద్రతా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ కమాండర్ టిపి.భాఘెల్, సీఐలు పి.రాఘవేందర్, నరసింహారావు, సత్యనారయణ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రక్త పరీక్షలు బంద్

- తెలంగాణ డయాగ్నోస్టిక్ సెంటర్‌లో నిలిచిన సేవలు
- 104 సిబ్బంది సమ్మెలోకి వెళ్లడమే కారణమంటున్న వైద్యులు
- వారం రోజులుగా రిపోర్టులు అందక.. ప్రజలకు తప్పని తిప్పలు



నల్లగొండ టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన తెలంగాణ డయాగ్నోస్టిక్ సెంటర్‌లో వారం రోజులుగా రక్త పరీక్షలు నిలిచిపోయాయి. డయాగ్నోస్టిక్ సెంటర్‌లో ఉండే టెక్నీషియన్లు 104 స్కీంలో పని చేసేవారే. వారంతా తమ సమస్యల పరిష్కారం కోసం వారం రోజుల నుంచి సమ్మె బాట పట్టారు. దీంతో జిల్లా కేంద్రం ఆస్పత్రిలోని తెలంగాణ డయాగ్నోస్టిక్ సెంటర్‌లో రక్త పరీక్షలు నిలిచిపోయాయి. జిల్లా వ్యాప్తంగా జర్వాలు ప్రబలుతున్న ఈ సమయంలో వైద్య పరీక్షలు నిలిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఉచితంగా అన్ని రకాల పరీక్షలు

అత్యంత ఖరీదైన రక్త పరీక్షలను ఉచితంగా చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రిలో తెలంగాణ డయాగ్నోస్టిక్ సెంటర్‌ను అత్యంత ఆధునిక వసతులతో ఏర్పాటు చేసింది. అందులో మెడికల్ ఆఫీసర్‌తో పాటు పలువురు టెక్నీషియన్‌లను నియమించింది. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అర్బన్ హెల్త్ సెంటర్లు, పల్లె, పట్టణ దవఖానాల నుంచి రక్త నమూనాలను సేకరించి ప్రత్యేక వాహనాల ద్వారా తెలంగాణ డయాగ్నోస్టిక్ సెంటర్‌కు తరలిస్తారు. ఇక్కడ పరీక్షల అనంతరం రిపోర్టులను సంబంధిత వ్యక్తుల సెల్‌ఫోన్‌కు పంపించడంతో పాటు ఆయా మెడికల్ ఆఫీసర్లకు కూడా పంపిస్తారు. ఆ రిపోర్టుల ఆధారంగా డాక్టర్లు మందులు రాసి వైద్య సేవలను అందిస్తారు. ప్రస్తుతం రక్త పరీక్షల రిపోర్టులు వచ్చే పరిస్థితి లేకపోవడంతో రోగులకు సరైన వైద్యం అందడం లేదు.

జ్వరాల సీజన్‌లో..

ప్రస్తుతం జిల్లాలో సీజనల్ వ్యాధులై డెంగీ, మలేరియా, టైఫాయిడ్ వంటి విష జ్వరాలు ప్రభలి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. క్షేత్ర స్థాయిలో ప్రజలు జ్వరాలతో బాధపడుతూ ప్రభుత్వ ఆస్పత్రులకు వెళ్లి రక్త పరీక్షలు చేయించుకోవాలని భావించినా.. పరీక్షలు నిలిచిపోయి రిపోర్టులు రాకపోవడంతో సరైన వైద్యం అందడం లేదు. ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి వేలాది రూపాయలు వెచ్చించలేక, ఇటు ప్రభుత్వ వైద్యం అందక పేదలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో చేరుతున్న వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. వారికి తప్పనిసరిగా రక్త చేయాల్సి ఉంటుంది. ఇప్పటికైనా అధికారుల స్పందించి వెంటనే తెలంగాణ డయాగ్నోస్టిక్ సెంటర్‌లో వైద్య పరీక్షలు చేయించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

న్యూస్‌రీల్

రేపు మునుగోడు బంద్



నినాదాలు చేస్తున్న అఖిలపక్ష నాయకులు

మునుగోడు : మునుగోడులో రెవెన్యూ డివిజన్ కార్యాలయం ఏర్పాటు చేయపోవడం, ఇతర అభివృద్ధి పనులు చేపట్టపోవడాన్ని నిరసిస్తూ సోమవారం మునుగోడు బంద్ పాటించనున్నట్లు మునుగోడు హక్కుల సాధన సమితి జేఏసీ నాయకులు పాలకూరి నర్సింహగౌడ్, సర్పంచ్ మిర్యాల వెంకన్న తెలిపారు. శనివారం మునుగోడులో నిర్వహించిన అఖిల పక్ష సమావేశంలో వారు మాట్లాడుతూ మునుగోడ మండల కేంద్రాన్ని మున్సిపాలిటీగా ఏర్పాటు చేయడంతోపాటు 50 పడకల ఆసుపత్రి, ప్రభుత్వ ఇంటర్, డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సోమవారం నాటి బంద్‌లో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు సురిగి నర్సింహగౌడ్, పాల్వాయి చెన్నారెడ్డి, జిట్టగొని యాదయ్య, ముచ్చపోతుల నర్సింహ, ఈదులకంటి కైలాస్, బొమ్మగోని అనిల్, ఎండీ.అన్వర్, యసరాని దినేష్, పందుల సురేష్, శ్రీను, శశి పాల్గొన్నారు.

చదువుతోనే ఉజ్వల భవిష్యత్



విద్యార్థులకు బోధిస్తున్న డీటీడీఓ రాజ్‌కుమార్

పెద్దవూర : చదువుతోనే ఉజ్వల భవిష్యత్ లభిస్తుందని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి (డీటీడీఓ) ఎస్‌పీ.రాజ్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం పెద్దవూరలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల, ఎస్టీ హాస్టల్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరు పట్టికలు, రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు హిందీ, జీవశాస్త్రం సబ్జెక్టుల్లో ప్రశ్నలు అడిగి సమాధానాలను రాబట్టారు. ఎస్‌ఏ-1 పరీక్ష తీరును పరిశీలించి మాట్లాడారు. విద్యార్థులు ప్రణాళికబద్ధంగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.ఆయన వెంట ఆశ్రమ పాఠశాల హెచ్‌ఎం డి.బాలోజీ, వార్డెన్ కొల్లు బాలకృష్ణ, ఉపాధ్యాయులు కూన్‌రెడ్డి రాంరెడ్డి, ఎండీ.షబ్బీర్, బి.కృష్ణ, శ్రీనివాస్, సురేందర్, సైదులు, శాంతి, రామయ్య, షాహీన్‌బేగం తదితరులు పాల్గొన్నారు.

గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

రామగిరి(నల్లగొండ) : నల్లగొండ ఎన్జీ కళాశాలలో ఖాళీగా ఉన్న వివిధ సబ్జెక్టులు బోధించడానికి గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కామర్స్ 2, కంప్యూటర్ సైన్స్ 3, ఎకనామిక్స్ 2, హిస్టరీ 1, తెలుగు 2, జువాలజీ 2, బీబీఏ ఈ కామర్స్ 1 పోస్టులు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఈనెల 11వ తేదీలోపు దరఖాస్తులను కళాశాలలో సమర్పించాలని సూచించారు.

రాష్ట్రస్థాయిలో ద్వితీయ బహుమతి



బహుమతి అందజేస్తున్న ఎండీ సజ్జనార్

నల్లగొండ రూరల్ : ఆర్టీసీ నల్లగొండ రీజియన్ రాఖీ, శ్రావణ మాసం చాలెంజ్‌లో రాష్ట్ర స్థాయిలో సాధించిన ఆదాయంలో ద్వితీయ స్థానంలో నిలిచింది. దీంతో శనివారం హైదరాబాద్‌లో నల్లగొండ ఆర్టీసీ ఆర్‌ఎం.శ్రీదేవికి ఆర్టీసీ ఎండీ సజ్జనార్ అవార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో అన్ని డిపోల డీఎంలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

నేడు దళితబంధుపై అవగాహన

నల్లగొండ : నల్లగొండ నియోజకవర్గంలోని దళితబంధు రెండవ విడత లబ్ధిదారులకు ఆదివారం నల్లగొండ పట్టణంలోని లక్ష్మి గార్డెన్‌లో 10 గంటలకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్, అదనపు కలెక్టర్లు, దళిత బంధు ప్రత్యేక అధికారి, ఇతర జిల్లా అధికారులు పాల్గొననున్నారని పేర్కొన్నారు.

కల్వకుంట్ల కుటుంబానికి బుద్ధి చెప్పాలి

- మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



మాట్లాడుతున్న పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పక్కన వేముల వీరేశం తదితరులు

నకిరేకల్ : కల్వకుంట్ల కుటుంబానికి రానున్న ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని టీపీసీసీ ఎన్నికల ప్రచార కమిటీ కో చైర్మన్, ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్రంలో, దేశంలో కాంగ్రెస్‌ను గెలిపించుకునే సమయం ఆసన్నమైందని అన్నారు. శనివారం ఆయన హైదరాబాద్ నుంచి ఖమ్మంకు వెళ్తూ నకిరేకల్ కొద్దిసేపు ఆగారు. స్థానిక మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశంతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఎన్నికల్లో కల్వకుంట్ల కుటుంబం డబ్బు సంచులతో వస్తుందని, ఆ డబ్బంతా పన్నుల రూపంలో మనం కట్టినదని, తీసుకోండి అని అన్నారు. హైదరాబాద్ నగరం చుట్టూ కాంగ్రెస్ పార్టీ రింగ్ రోడ్డు ఏర్పాటు చేస్తే.. కల్వకుంట్ల కుటుంబం ఆ రోడ్డును కాంట్రాక్టర్లకు తాకట్టు పెట్టిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఎవ్వరు ఉన్నా వారి హస్తం గుర్తు మీద ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగనే ఆరు గ్యారెంటీ స్కీంలను అమలు చేస్తామన్నారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామన్నారు. ప్రతి పేదవానికి ఇంటి స్థలం, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు, రూ.500కే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం, రూ.2 లక్షల రైతు రుణమాఫీ వంటి హామీలన్నీ అమలు చేస్తామన్నారు. ఖమ్మం జిల్లాలో 10కి 10, ఉమ్మడి నల్లగొండలో 12కు 12 సీట్లు గెలిచితీరుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో నాయకులు పన్నాల రాఘవరెడ్డి, రమేష్, గుత్తా మాధవరెడ్డి, మాద యాదగిరి, కాటం వెంకన్న, యానాల లింగారెడ్డి, గాదగోని కొండయ్య, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, చెవుగోని శ్రీను, యాసారం వెంకన్న, మాదగోని సైదులుగౌడ్, చందంపల్లి నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న రామస్వామి

దేవరకొండ : మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు నూనె రామస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులు 18 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.26 వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జూలూరు వెంకట్రాములు, అలమోని మల్లయ్య, జంగమ్మ, ధనలక్ష్మి, ఝాన్సీ, అమృతమ్మ తదితరులున్నారు.

వైద్యరంగానికి అధిక ప్రాధాన్యం



జ్యోతిప్రజ్వలన చేసి కాన్ఫరెన్స్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే భగత్, డాక్టర్లు

నాగార్జునసాగర్: తెలంగాణ ప్రభుత్వం వైద్యరంగానికి అధిక ప్రాదాన్యం ఇస్తుందని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. నాగార్జున సాగర్‌లోని విజయ విహార్‌లో రెండు రోజుల పాటు నిర్వహించనున్న రాష్ట్ర ఫిజీషియన్ కాన్ఫరెన్స్‌కు శనివారం ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పేదలకు మెరుగైన వైద్యం అందించాలన్న లక్ష్యంతోనే సీఎం కేసీఆర్ జిల్లాకు ఒక మెడికల్ కళాశాలను ఏర్పాటు చేశారని అన్నారు. మరో నాలుగేళ్ల తర్వాత ఏడాదికి 20వేల మంది డాక్టర్లు వైద్య విద్యను పూర్తిచేసుకొని బయటకు వస్తారని పేర్కొన్నారు. వైద్యఆరోగ్యశాఖ మంత్రిగా హరీష్‌రావు బాధ్యతలు స్వీకరించిన తర్వాత ప్రతి నియోజకవర్గానికి ఒక 100పడకల ఆస్పత్రిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రముఖ డాక్టర్లు మాట్లాడుతూ.. ప్రపంచ వ్యాప్తంగా జరిగే పరిశోధనలు వాటి ఫలితాలు ప్రజలకు చేరువకావాలన్నదే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో డాక్టర్లు రామ్మూర్తి, మాత్యనాయక్, మధుసూదన్‌రెడ్డి, విజయ్‌మోహన్, ఎ.రవీందర్‌రెడ్డి, పాల్వాయి వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, అనిల్, వేణుగోపాల్, సుధతో పాటు వెయ్యిమంది డాక్టర్లు, ఉన్నత విద్యనభ్యసించే విద్యార్థులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న నాటక ప్రదర్శన



సంఘం శరణం గచ్ఛామి నాటకంలోని ఓ సన్నివేశం

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో శనివారం రాత్రి జిల్లా షెడ్యూల్డ్ కులాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'సంఘం శరణం గచ్ఛామి' నాటక ప్రదర్శన ఆకట్టుకుంది. ముందుగా ఏఎస్‌డబ్ల్యూఓ వి.వెంకటకృష్ణ సారథ్యంలో జ్యోతి ప్రజల్వన చేశారు. కళాకారులు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జీవిత చరిత్రపై నాటకాన్ని ప్రదర్శించారు. కార్యక్రమంలో వార్డెన్లు అమర్‌నాథ్, జానిమియా, సత్యనారాయణ, శ్రీనివాస్‌రావు, సావిత్రి, సీత, పార్వతి, రాధా, సుమలత, పరుశురాములు తదితరులు పాల్గొన్నారు.

అవకాశాలను అందిపుచ్చుకోవాలి

- కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్



ఉద్యోగాలు పొందిన అభ్యర్థులను అభినందిస్తున్న కలెక్టర్ కర్ణన్, జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి

నల్లగొండ : ప్రభుత్వం, వివిధ శాఖలు కల్పిస్తున్న అవకాశాలను నిరుద్యోగులు అందిపుచ్చుకోవాలని కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్ అన్నారు. జిల్లా పరిషత్ నిర్వహించిన స్టడీ సెంటర్‌లో శిక్షణ పొంది పోలీస్ శాఖలో ఉద్యోగాలు సాధించిన వారిని జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డితో కలిసి అభినందించి మాట్లాడారు. ఉద్యోగాలు రానివారు నిరాశ చెందకుండా కష్టపడి చదివి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలన్నారు. జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ నిరుద్యోగ అభ్యర్థుల కోసం తెలంగాణ ప్రభుత్వం ఇచ్చే నోటిఫికేషన్లలో తమ ప్రతిభను నిరూపించుకునేందుకు శిక్షణ ఇచ్చామన్నారు. ఇక్కడ శిక్షణ పొందిన ఏడుగురు అభ్యర్థులు ఉద్యోగాలు సాధించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ ఎస్.ప్రేమ్‌కరణ్‌రెడ్డి, డిప్యూటీ సీఈఓ జి.కాంతమ్మ, ఏపాల సత్యనారాయణరెడ్డి, కొప్పు రాంబాబు, అనిత ఉన్నారు.

భూ సమస్యలను పరిష్కరించాలి

చందంపేట : రైతుల భూ సమస్యల సత్వర పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్ సూచించారు. శనివారం చందంపేట తహసీల్దార్ కార్యాలయంలో కలెక్టర్ భూ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాల రైతులు ధరణి ద్వారా దరఖాస్తు చేసుకున్న భూ సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. కలెక్టర్ వెంట స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, దేవరకొండ ఆర్డీఓ శ్రీరాములు, తహసీల్దార్ రాములు, వైద్యాధికారి చందునాయక్, ఆర్‌ఐ నజీర్, అనిల్ ఉన్నారు.

ప్రజలకు జవాబుదారిగా ఉండాలి

డిండి : రెవెన్యూ శాఖాలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించడంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ జవాబుదారిగా పని చేయాలని కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్ సంబందితాధికారులకు సూచించారు. శనివారం మండల కేంద్రంలోని డిండి ప్రాజెక్టు సందర్శించి ఆయకట్టు, నీటి సామర్థ్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ధరణి పెండింగ్ దరఖాస్తులు, రెవెన్యూ రికార్డులను పరిశీలించారు. స్థానిక పీహెచ్‌సీని తనిఖీ చేసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట తహసీల్దార్ ఎస్.తిర్పతయ్య, డీటీ చంద్రశేఖర్, ఇరిగేషన్ ఏఈ ఫయాజ్ ఉన్నారు.



దేవరకొండలో వైద్య సేవలపై ఆరా తీస్తున్న కలెక్టర్

పోషకాహారం అందించాలి

దేవరకొండ : ముఖ్యమంత్రి అల్పాహారం పథకం ద్వారా మెనూ ప్రకారం.. విద్యార్థులకు పోషకాహారం అందించాలని కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం దేవరకొండలోని ప్రభుత్వ బాలికల ప్రాథమిక పాఠశాలలో అల్పాహార పథకం అమలు తీరును ఆయన పరిశీలించారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ ఉన్నారు.

ఏరియా ఆస్పత్రి తనిఖీ..

దేవరకొండ ఏరియా ఆస్పత్రిని శనివారం కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని వార్డులు, లేబర్ రూం, ఉచిత డయాలసిస్ వార్డులను తనిఖీ చేసి రోగులతో మాట్లాడారు. ఆస్పత్రిలో అందుతున్న వైద్య సేవల గురించి ఆరాతీశారు. రోగులకు వైద్యులు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఆయన వెంట ఆర్డీఓ శ్రీరాములు, ఆస్పత్రి సూపరింటెండెంట్ రాములునాయక్ తదితరులున్నారు.

మెనూ ప్రకారం అల్పాహారం అందించాలి



అనుములలో అల్పాహారాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ కర్ణన్

హాలియా : సీఎం అల్పాహార పథకాన్ని మెనూ ప్రకారం అందించాలని కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్ అధికారులను ఆదేశించారు. శనివారం మండలంలోని అనుముల ప్రాథమిక పాఠశాల్లో అల్పాహార పథకం అమలు తీరును ఆయన డీఈఓ భిక్షపతితో కలిసి తనిఖీ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు ఎలాంటి సమస్యలు లేకుండా పౌష్టికాహారాన్ని అందించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట మండల ప్రత్యేకాధికారి రాజ్‌కుమార్, తహసీల్దార్ జయశ్రీ, ఎంపీడీఓ లక్ష్మి, ఎంఈఓ బాలునాయక్, మున్సిపల్ మేనేజర్ రషీద్, హెచ్‌ఎం చంద్రునాయక్ తదితరులు ఉన్నారు.

క్లుప్తంగా

కాంగ్రెస్‌లోకి తిరుమలగిరి సర్పంచ్

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : తిరుమలగిరి సర్పంచ్ శాగం శ్రవణ్‌కుమార్‌రెడ్డి బీఆర్‌ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ గూటికి చేరనున్నారు. ఆదివారం హాలియాలో నిర్వహించే కుందూరు జైవీర్‌రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న అనంతరం సీఎల్పీ మాజీ నేత కుందూరు జానారెడ్డి సమక్షంలో ఆయన కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకోనున్నారు. బీఆర్‌ఎస్ పార్టీలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ రెండు గ్రూపులు ఉండటంతో ఆయన ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అనుచరుడిగా కొనసాగుతున్నారు. ప్రభుత్వం ఇటీవల పంపిణీ చేసిన దళితబంధు, బీసీ బంధు, గృహలక్ష్మిలో గ్రామ సర్పంచ్‌గా తన ప్రమేయం లేకుండానే తనకు తెలియకుండానే లబ్ధిదారుల ఎంపిక జరిగిందని, పార్టీ కోసం కష్టపడి పనిచేసినప్పటికి సరైన గుర్తింపు లభించకపోవడంతోనే తాను పార్టీ మారుతున్నట్టు శ్రవణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. సర్పంచ్ ఎన్నికల్లో రెబల్ అభ్యర్థిగా పోటీచేసి త్రిముఖ పోటీల్లో గెలుపొందారు. తిరుమలగిరి ఎంపీటీసీ పుట్లూరి రాజశేఖర్‌రెడ్డి బీఆర్‌ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరిన రెండు నెలలకే అదే గ్రామ సర్పంచ్ కాంగ్రెస్‌లో చేరనుండటం గమనార్హం.

జిల్లా సాధన ఉద్యమంలో భాగస్వాములు కావాలి

మిర్యాలగూడ టౌన్ : జిల్లా సాధన ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని బహుజన ముక్తి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వజ్జగిరి అంజయ్య అన్నారు. శనివారం జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే దీక్షలు ఏడో రోజుకు చేరుకున్నాయి. దీక్షలో బహుజన ముక్తి పార్టీ కార్యకర్తలు సంఘీభావం తెలిపి దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా బహుజన ముక్తి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వజ్జగిరి అంజయ్య మాట్లాడారు. జిల్లా ఏర్పాటు చేయాలని కోరుతూ బీసీ సంఘం ఆధ్వర్యంలో కళ్లకు గంతలు కట్టుకుని ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో జిల్లా సాధన సమితి నాయకులు డాక్టర్ రాజు, దాసరాజు జయరాజు, ధనావత్ ఉష్యా నాయక్, కోలా సైదులు ముదిరాజ్, మాడుగుల శ్రీనివాస్, బీఎంపీ నాయకులు ఉన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

● మిర్యాలగూడ ఎమ్మెల్యే భాస్కర్‌రావు



మిర్యాలగూడ : వైకుంఠధామాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ : గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. శనివారం మండలంలోని తుంగపాడు– బాబుసాయిపేట వరకు ఆర్‌అండ్‌బీ నిధులు రూ.2కోట్లతో బ్రిడ్జి నిర్మాణ పనులకు, పంచాయతీరాజ్‌శాఖ నిధులు రూ.60లక్షలతో సామ్యతండా, కుంటకిందితండా, కుర్యాతండా గ్రామపంచాయతీల్లో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాలను ఆయన ప్రారంభించారు. అనంతరం గ్రామ పంచాయతీలకు స్పోర్ట్స్ కిట్‌లను, ఆడపడుచులకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. అలాగే ఎన్‌బీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కోచింగ్ తీసుకొని కానిస్టేబుళ్లుగా ఎంపికైన 20మంది, ఎస్‌ఐగా ఎంపికైన అభ్యర్థులను తన క్యాంపు కార్యాలయంలో ఫౌండేషన్ చైర్మన్ సిద్ధార్థతో కలిసి ఎమ్మెల్యే సన్మానించారు. అలాగే పట్టణంలోని బాపూజీ నగర్‌లో రూ.కోటితో నిర్మించిన వైకుంఠధామాన్ని ప్రారంభించి, సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఇందిరమ్మ కాలనీ, తాళ్లగడ్డలో సీసీ రోడ్ల నిర్మాణానికి, రవీంద్రనగర్‌లో ఆర్‌అండ్‌బీ నిధులు రూ.3.96కోట్లతో అద్దంకి బైపాస్ నుంచి రైల్వే స్టేషన్ వరకు నిర్మాణం పూర్తి చేసుకున్న సీసీ రోడ్డును ప్రారంభించారు. అనంతరం పట్టణంలోని సంత్‌సేవాలాల్ భవన ఆవరణలో ముస్లిం షాదీఖానా నిర్మాణం కోసం ఎమ్మెల్యే స్థానిక మైనార్టీ నాయకులు, ముస్లిం మత పెద్దలతో కలిసి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలకుల హయాంలో నిరాధారణకు గురైన పల్లెలు, నేడు బీఆర్‌ఎస్ హయాంలో అభివృద్ధితో కళకళలాడుతున్నాయన్నారు. ఆయా కార్యక్రమాల్లో రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, న్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్ర విష్ణు, ఎంపీపీ నూకల సరళహన్మంతరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిట్టిబాబునాయక్, మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు గడగోజు ఏడుకొండలు, మండల పార్టీ అధ్యక్షుడు మట్టపల్లి సైదులుయాదవ్, పీఏసీఎస్ చైర్మన్ శాగం ఆదిరెడ్డి, నాయకులు నాగలక్ష్మి, ఉదయ్‌భాస్కర్, రమేష్, సందేషి ఆంజనేయరాజు, లక్ష్మీనారాయణ, వెంకన్న, భీమ్లానాయక్, సైదిరెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, అభిరాణి, సక్కుబాయి, ధనలక్ష్మి, వినాయకరావు, దుర్గాచారి, శ్రీను, ధనమ్మ, భాగ్యమ్మ, విజయ్, మార్కెట్ చైర్మన్ బైరం బుచ్చయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ చిట్టిబాబునాయక్, సైదులు, వెంకటరత్నం, శ్రీకాంత్, సుధాకర్ పాల్గొన్నారు.

కేటీఆర్ పర్యటనపై సమావేశం

ఈనెల 10న మిర్యాలగూడలో జరిగే మంత్రి కేటీఆర్‌పర్యటనను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే నల్ల మోతు భాస్కర్‌రావు అన్నారు. శనివారం పట్టణంలోని వాసవీభవన్‌లో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అధ్యక్షతన జరిగిన కౌన్సిలర్ల సమావేశంలో ఎమ్మెల్యే భాస్కర్‌రావు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ విష్ణు, డీసీసీబీ డైరెక్టర్ బంటు శ్రీనివాస్, నాగార్జునాచారి, వెంకన్న, శ్రీనివాస్‌గౌడ్, గిరి, షేక్ పాల్గొన్నారు.

రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన

వేములపల్లి : మండలంలోని లక్ష్మీదేవిగూడెం– చలిచీమలపాలెం గ్రామం వరకు రూ.40లక్షలతో నిర్మించ తలపెట్టిన రోడ్డు నిర్మాణ పనులకు, ఆమనగల్లు– రావువారిగూడెం వరకు రూ.45లక్షలతో నిర్మించే బీటీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భాస్కర్‌రావు శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, సర్పంచ్‌లు చెరుకుపల్లి కృష్ణవేణి, నర్సిరెడ్డి, సల్కునూరు పీఏసీఎస్ చైర్మన్ గడ్డం స్పృధర్‌రెడ్డి, మాజీ ఏఎంసీ డైరెక్టర్ కృపాకర్ రావు, ఉప సర్పంచ్ చెన్నబోయిన లక్ష్మీ, నాయకులు పేరాల రమేష్, పల్లా భిక్షం, సుమన్, సైదులు, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే మళ్లీ గెలిపిస్తాయి

● ఎమ్మెల్యే రవీంద్రకుమార్

చందంపేట : రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలే రాబోయే ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌ను గెలిపిస్తాయని, కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శనివారం చందంపేట మండలంలోని గన్నెర్లపల్లి గ్రామంలో 'మన ఊరు -మన ప్రభుత్వం-మన పథకాలు' కార్యక్రమంలో భాగంగా రూ.20లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, రూ.20లక్షలతో నిర్మిస్తున్న గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులకు, ధర్మతండాలో రూ.1.12కోట్లతో చేపడుతున్న బీటీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి మాట్లాడారు. అనంతరం హంక్యతండాలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూన్సావత్ పార్వతీ, జెడ్పీటీసీ బుజ్జి, మల్లారెడ్డి, సర్వయ్య, రాజవర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, మోహన్‌కృష్ణ, సర్పంచ్ మంగమ్మరమేశ్, రాజు పాల్గొన్నారు.



గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమే లక్ష్యం



తిరుమలగిరి : అల్వాల చెరువులో చేప పిల్లలను వదులుతున్న ఎమ్మెల్యే భగత్

తిరుమలగిరి(నాగార్జునసాగర్): గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ అన్నారు. శనివారం మండలంలోని అల్వాల చెరువులో ప్రభుత్వం మత్స్యకారులకు అందజేస్తున్న ఉచిత చేప పిల్లల పంపిణీని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కుల వృత్తులను ప్రోత్సహించాలనే సంకల్పంతో సీఎం కేసీఆర్ అన్ని కులాలకు సమప్రధాన్యతను ఇస్తూ వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తున్నాడని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ ఇరిగి పెద్దులు, హాలియా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షుడు నాగయ్య, ఏబీఎస్ నియోజకవర్గ అధ్యక్షుడు బిక్షానాయక్, మండల ప్రధాన కార్యదర్శి తిరుమల్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు మునగాల జానికి రాములు, మార్కెట్ డైరెక్టర్లు, మరియమ్మ, హరికృష్ణ, నాయకులు పాల్గొన్నారు.

మినీ ట్యాంకుబండ్ పనులు పరిశీలన

హాలియా : మున్సిపాలిటీ కేంద్రంలో రూ. 13.5కోట్లతో నిర్మిస్తున్న మినీ ట్యాంకు బండ్, చిల్డ్రన్ పార్క్, అప్రోచ్ రోడ్డు పనులను శనివారం సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ పరిశీలించి పలు సూచనలు చేశారు. పనులను నాణ్యతతో చేపట్టాలని, త్వరితగతిన పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులనుయ అదేశించారు. ఆయన వెంట మాజీ ఎడమ కాల్వ వైస్ చైర్మన్ మలిగిరెడ్డి లింగారెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు ముత్యాలు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సత్యనారాయణ, ఏఈ వెన్నెల్, కౌన్సిలర్ ప్రసాద్ నాయక్, మార్కెట్ డైరెక్టర్ సురభి రాంబాబు, సర్పంచ్ వెంకట్‌రెడ్డి, నాయకులు ఉన్నారు.

పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ

హాలియా : మండలంలోని యాచారం గ్రామంలో శనివారం సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్, జెడ్పీ వైస్‌చైర్మన్ ఇరిగి పెద్దులుతో కలిసి 83మంది పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రాములు గౌడ్, న్యాయవాది ఇరిగి నరేష్‌ప్రతాప్, నాయకులు ఇరిగి, లక్ష్మయ్య, దున్న విజయేందర్, ఇరిగి లక్ష్మణ్, సింగారపు చక్రి, చందు, ఎండీ రంజాన్, ఇరిగి రఘు, మొండికత్తి నితిన్ తదితరులు ఉన్నారు.

24గంటలు కరెంట్ ఇచ్చే వరకు రైతులు ఉద్యమించాలి


మిర్యాలగూడ టౌన్: తెలంగాణలో వ్యవసాయానికి 24గంటలు కరెంట్ ఇచ్చే వరకు రైతులు ఉద్యమించాలని కాంగ్రెస్ కిసాన్ సెల్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు సుంకేటి అన్వేష్‌రెడ్డి అధ్యక్షతన నల్లగొండ జిల్లా రైతుల పక్షాన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో కోదండరెడ్డి పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల కంటే నల్లగొండ జిల్లాలో వరి సాగు ఎక్కువగా చేశారని, సీఎం కేసీఆర్ రైతులకు 24గంటలు కరెంట్ ఇవ్వకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. సాగర్ ఆయకట్టులో సరిగా నీటిని విడుదల చేయకపోవడంతో రైతులకు ఇబ్బందులు తప్పడం లేదన్నారు. రైతులకు గిట్టుబాటు ధరలు లేక ఆత్మహత్యకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి రైతులు తగిన బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు. సమావేశంలో నల్లగొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, సత్తిరెడ్డి, ఆదిరెడ్డి, నర్సింహ్మారెడ్డి, గట్టయ్య, కళావతి, ప్రభావతి తదితరులున్నారు.

పోలింగ్ బూత్‌లలో సౌకర్యాలు కల్పించాలి

● అదనపు కలెక్టర్ శ్రీనివాస్

త్రిపురారం : ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునే విధంగా పోలింగ్ బూత్‌లలో సౌకర్యాల కల్పనకు అధికారులు ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలంలోని త్రిపురారం, చెన్నాయిపాలెం, వస్త్రం తండా, సత్యంపాడు తండా, మాటూర్, డొంక తండా, బడాయి గడ్డ, రాగడప, పలుగు తండా, మీట్యా తండా, లచ్చతండా, కాపువారి గూడెం గ్రామాల్లోని పోలింగ్ బూత్‌లను రెవెన్యూ సిబ్బందితో కలిసి వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి పోలింగ్ బూత్‌లలో ర్యాంపులు, విద్యుత్, మంచి నీటి వసతిపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. బిల్డింగ్‌ల సమస్యలు ఏమైనా ఉన్నాయా అని ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గాజుల ప్రమీలా, డిప్యూటీ తహసీల్దార్ సైదులు, ఆర్‌ఐ సైదులు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకానికి అందరూ సహకరించాలి



మిర్యాలగూడ : విద్యార్థులకు అల్పాహారం వడ్డిస్తున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్

మిర్యాలగూడ : నియోజకవర్గ స్థాయిలో పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన షాబునగర్ ప్రాథమిక పాఠశాలను అదనపు కలెక్టర్ శ్రీనివాస్ శనివారం ఆకస్మికంగా సందర్శించి అల్పాహార కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ చెన్నయ్య, జిల్లా సివిల్ సప్లయ్ అధికారి నాగేశ్వర్‌రావు, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్‌రావు, ఎంపీడీఓ గార్లపాటి జ్యోతిలక్ష్మీ, ఎంఈఓ బాలాజీనాయక్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్, మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి భోగవెల్లి వెంకటరమణచౌదరి, ప్రధానోపాధ్యాయులు సారయ్య, హరి పాల్గొన్నారు.

రికవరీ ఆఫీసర్ వారి కార్యాలయం

డెట్స్ రికవరీ ట్రిబ్యునల్

డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఆర్థిక మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం
31-31-21, నారాయణ భవనం, సాయిబాబా వీధి, డాబాగార్డెన్స్, విశాఖపట్నం-530 020
ఫోన్ నెం.0891-2957045. ఇ-మెయిల్ : ro2.drtvpatnam@gmail.com

ప్రొక్లమేషన్ ఆఫ్ సేల్-కమ్-ఇ-వేలం అమ్మకపు నోటీసు

(ఆదాయపన్ను చట్టం 1961 యొక్క 2వ షెడ్యూలు రూల్ 52(2) చూడుము)

ఆర్.పి./72/2018లో ఒ.ఎ./393/2016

1. ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్., దానవాయిపేట బ్రాంచి, రాజమండ్రి, తూర్పు గోదావరి జిల్లా వెర్సెస్ శ్రీ ప్రమోద్ దాస్ & ఇతరులు మధ్యనున్న ఒ.ఎ.నెం. 393/2016 నకు [illegible] 1993 యొక్క 19(22) [illegible] డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం [illegible] తేది. 22-01-2018న [illegible]

2. రికవరీ సర్టిఫికెట్‌లో సూచించిన రూ॥ 1,06,66,089.00 పైబడు (అక్షరములలో ఒక కోటి ఆరు లక్షల అరవై ఆరు వేల ఎనభై తొమ్మిది రూపాయలు మాత్రమే) [illegible] ఆర్.పి.నెం.72/2018 [illegible]

(CD 1) శ్రీ ప్రమోద్ దాస్ [illegible]
(CD 2) శ్రీ [illegible] డోర్ నెం. 5-76, [illegible] పశ్చిమ గోదావరి జిల్లా.
(CD 3) శ్రీ [illegible] డోర్ నెం. 2-23, [illegible] పశ్చిమ గోదావరి.
(CD 4) శ్రీ [illegible] డి.నెం. 20-105/1 B, [illegible] పశ్చిమ గోదావరి
(CD 5) శ్రీ [illegible] డి.నెం.24-18-27/1, [illegible] పశ్చిమ గోదావరి జిల్లా.

3. [illegible] రూ॥ 2,99,22,532.00 (తేది. 31-12-2022 [illegible]) తేది.31-12-2022 [illegible]

4. [illegible] https://www.bankeauctions.com [illegible]

బిడ్స్ స్వీకరించుటకు ఆఖరి తేది : 09-11-2023 (సా॥ 4.00 గం॥లకు), వేలం తేది : 13-11-2023

షెడ్యూలు & ఐటమ్ నెం.	ఆస్తి యొక్క విస్తీర్ణం & ప్లాట్ నెం.	రిజర్వుధర రూ॥	ధరావతు రూ॥	బిడ్ పెంపుదల రూ॥	వేలం సమయం*
షెడ్యూలు -బి యొక్క ఐటమ్ నెం.1	ప్లాట్ నెం. 403 నుండి 409 వరకు 1400 చ॥గ॥లు మరియు ప్లాట్ నెం. 410లో 192 చ॥గ॥లు మొత్తం 1593 చ॥గ॥లు	45,87,800/-	4,58,780/-	50,000/-	ఉదయం 11.00 గం॥ల నుండి మధ్యాహ్నం 12.00 గం॥ల వరకు
షెడ్యూలు -బి యొక్క ఐటమ్ నెం.2	ప్లాట్ నెంబర్లు 1,2, 411 నుండి 417 వరకు 2181 చ॥గ॥లు	62,81,300/-	6,28,130/-	50,000/-	
షెడ్యూలు -బి యొక్క ఐటమ్ నెం.3	ప్లాట్ నెంబర్లు 313 నుండి 322, 342 నుండి 351 వరకు 4266 చ॥గ॥లు	1,22,86,000/-	12,28,600/-	1,00,000/-	
షెడ్యూలు -సి యొక్క ఐటమ్ నెం.1	533.32 చ॥గ॥లు (ప్లాట్ నెం. 189/సి, 190/సి)	57,59,800/-	5,75,980/-	50,000/-	
షెడ్యూలు -సి యొక్క ఐటమ్ నెం.2	266.66 చ॥గ॥లు (ప్లాట్ నెం. 192/సి)	28,79,900/-	2,87,990/-	25,000/-	
షెడ్యూలు -సి యొక్క ఐటమ్ నెం.3	266.66 చ॥గ॥లు (ప్లాట్ నెం. 259/సి)	28,79,900/-	2,87,990/-	25,000/-	
షెడ్యూలు -సి యొక్క ఐటమ్ నెం.4	ప్లాట్‌నెంబర్లు 252 నుండి 256, 263 నుండి 267 లో 2666.66 చ॥గ॥లు	2,87,99,900/-	28,79,990/-	1,00,000/-	
షెడ్యూలు -డి యొక్క ఐటమ్ నెం.1	1210 చ॥గ॥లు లేదా ఎకరా 0-10 గుంటలు (దస్తావేజు నెం. 213/2010)	7,62,300/-	76,230/-	10,000/-	
షెడ్యూలు -డి యొక్క ఐటమ్ నెం.2	1210 చ॥గ॥లు లేదా ఎకరా 0-10 గుంటలు (దస్తావేజు నెం. 214/2010)	7,62,300/-	76,230/-	10,000/-	
షెడ్యూలు -డి యొక్క ఐటమ్ నెం.3	1210 చ॥గ॥లు లేదా ఎకరా 0-10 గుంటలు (దస్తావేజు నెం. 215/2010)	7,62,300/-	76,230/-	10,000/-	
షెడ్యూలు -డి యొక్క ఐటమ్ నెం.4	1210 చ॥గ॥లు లేదా ఎకరా 0-10 గుంటలు (దస్తావేజు నెం. 216/2010)	7,62,300/-	76,230/-	10,000/-	

* ఇ-వేలం సమయం : ప్రతిసారి 5 నిముషాలు [illegible]

5. [illegible] https://www.bankeauctions.com [illegible] M/s. C1 Indian Pvt. Ltd. [illegible] ఫోన్ నెం. 9948182222, ఇ-మెయిల్ ఐడి : andhra@c1india.com

6. [illegible] https://www.bankeauctions.com [illegible]

7. [illegible] RTGS/NEFT/Funds [illegible] అకౌంట్ నెం. 09344915010026, [illegible] IFSC కోడ్ IBKL0000094 [illegible] 10-11-2023 [illegible]

8. [illegible]

[illegible]

(నేను స్వయంగా మరియు ఈ ట్రిబ్యునల్ ముద్రికతో విశాఖపట్నం వద్ద 21 సెప్టెంబర్, 2023న జారీచేయడమైనది.)

(డి.ఎస్.ఎస్.వి.ఎస్.కె. [illegible])
రికవరీ అధికారి-II, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం